# జీవనసంవేదన చిత్రకారుడు శీలావీర్రాజు

## ప్రఖ్యాతకవి, విమర్శకుడు నాళేశ్వరం శంకరం

**రవీంద్రభారతి, అక్టోబరు 13 ప్రభాతవార్త :** తెలుగు సాహిత్యంలో మరచిపోలేని సృజనాత్మక రచనలను అందించిన సాహితీకారుల స్మృతిలో ప్రముఖకవి, రచయిత శీలావీర్రాజు సాహిత్యం, జీవితంపై రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆదివారం తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నా దృష్టిలో అనే కార్యక్రమంలో ప్రముఖ కవి, విమర్శకుడు నాళేశ్వరం శంకరం శీలావీర్రాజుపై సమగ్రంగా విశేష ప్రసంగం చేస్తూ ఆయన ప్రయోగవాది, సౌందర్యోపాసకుడు, ప్రకృతి అన్వేషకుడు, సహృదశీలి, ప్రధానంగా మధ్యతరగతి జీవన సంవేదన చిత్రకారుడు అని కొనియాడారు. వీర్రాజు వచన కవిత్వ కథలకు మార్గదర్శి, వచన కథావ్యాసాలకు ఆధ్యుడు కూడా అన్నారు. ఒకరోజు నగర జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకుని మళ్ళీ వెలుగు అనే కావ్యంగా మలిచాలడన్నారు. వచన కవిత్వ ఉద్యమానికి కుందుర్తి తర్వాత వచన కవిత్వానికి కర్త ఖర్త క్రియగా ఉంటూ ఆయన స్థాపించిన ఫ్రీవర్స్‌ఫ్రంట్ ముందుకు తీసుకెళ్లి ఆ ఉద్యమాన్ని విస్తృతపరిచాడని తెలిపారు. మార్క్సిస్టు భావజాలం కలిగిన వీర్రాజు కిటికీకన్ను, ఎర్రడబ్బా రైలు సంపుటాలతో మధ్యతరగతి సంస్కృతిలో కొట్టుకుపోకుండా నిలబడ్డారని, తెలుగు సాహిత్యంపై చెరిగిపోని కవితాత్మక ముద్ర శీలావీర్రాజు అని నాళేశ్వరం శంకరం విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ రచయిత, సాహితీమూర్తులు పాల్గొన్నారు.